క్లుప్తంగా

సిద్ధేశ్వరుడికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్ధేశ్వరుడు

నర్సంపేట : చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వర ఆలయంలో మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అర్చకులు, భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు భిక్షమయ్య, సాయి, గణేశ్ సిద్ధేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేక పూజలు నిర్వహించారు. భక్తులు సిద్ధేశ్వరుడికి మొక్కులు చెల్లించారు.

దర్గా ఉత్సవాలు



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 16వ డివిజన్ జాన్‌పాకలో ముస్లింలు బుధవారం దర్గా ఉత్సవాలు నిర్వహించారు. ఖవ్వాలీ పాటలతో రాత్రి ఉర్రూతలూగించారు. దర్గాను విద్యుత్ దీపాలతో అలకరించారు. దర్గా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్ అధ్యక్షత వహించగా ఉత్సవాల్లో మాషుక్ రబ్బాని దర్గా హెడ్ నవీద్ బాబా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్పొరేటర్ సుంకరి మనీశా శివకుమార్, తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు



నర్సంపేట : చెన్నారావుపేటలోని కేజీబీవీలో, మండలంలోని ప్రభుత్వ స్కూళ్లలో బుధవారం డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు అంగోతు భద్రయ్య మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తలపెట్టే పోరాటాల్లో ఫెడరేషన్ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఫెడరేషన్ మండల ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్, జిల్లా కౌన్సిలర్లు యాకన్న, కొమురయ్య, వెంకటేశ్వర్లు, కేజీబీవీ ఎస్‌ఓ మెట్టుపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యదర్శుల ఎన్నిక

నర్సంపేట : సీపీఐ చెన్నారావుపేట మండల కార్యదర్శిగా పత్తి అనంతరెడ్డి, సహాయ కార్యదర్శిగా గుగులోతు నర్సింహ ఎన్నికయ్యారు. మండల మహాసభలో తొమ్మిది మందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాకాల వాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పీఏసీఎస్‌లో అవినీతికి పాల్పడిన వారి నుంచి డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 30 నుంచి నిర్వహించనున్న పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

నివాళి

నర్సంపేట : పట్టణంలోని 18వ వార్డుకు చెందిన గద్దమీది లక్ష్మి బుధవారం మృతి చెందగా ఆమె మృతదేహానికి టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుమారుడైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గద్దమీది తిరుమల్‌ను, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకూబ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపల్లి సందీప్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లింగగిరిలో..

నర్సంపేట : చెన్నారావుపేట మండలం లింగగిరికి చెందిన మెడబోయిన మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సొసైటీ చైర్మన్ సాదనబోయిన రాజు, అసోసియేషన్ సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జ్ తాడెం వినయ్, కుల సొసైటీ అధ్యక్షుడు సోనబోయిన రాజు, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శి జెట్టబోయిన రాజు, ఉపాధ్యక్షుడు సంకెళ్ల స్వామి, తాడెం రామచంద్రు, సాదరబోయిన అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని పదహారు చింతల్‌తండాకు చెందిన భానోతు గణేశ్ అనారోగ్యంతో హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన్ను బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న బుధవారం పరామర్శించారు. వైద్యచికిత్సపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బద్దునాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, మాజీ సర్పంచ్ సమ్మునాయక్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మురళీ నాయక్, మాజీ ఉపసర్పంచ్ కందికొండ విజయ్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ పాండ్స్‌తో మత్స్యకారులకు ఉపాధి

- చెరువులు, శిఖం భూములకు రక్షణ

నల్లబెల్లి : గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడంతోపాటు చెరువులు, శిఖం భూములను సంరక్షించాలనే దిశగా ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భాగంగా అన్ని గ్రామాల్లో ఫిష్ పాండ్స్ నిర్మాణానికి కార్యాచరణ చేపట్టింది. మండలంలోని 29 మూడు చెక్కలపల్లి గ్రామంలో మినహా మిగతా 28 గ్రామాల్లో పనులు చేపట్టారు. ఈ క్రమంలో 17 గ్రామాల్లో ఫిష్ పాండ్ నిర్మాణ పనులు పూర్తి కాగా 11 గ్రామాల్లో కొనసాగుతున్నాయి. పనులు సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు ప్రణాళికాయుతంగా చర్యలు చేపడుతున్నారు. గ్రామాల్లోని చెరువులకు 100 మీటర్ల దూరంలో 25 మీటర్ల పొడవు, 15 మీటర్ల వెడల్పు, 2 మీటర్ల లోతుతో రూ.8 లక్షల వ్యయంతో నాలుగు ఫిష్ పాండ్స్ ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా ఉపాధి మెరుగవడంతోపాటు చెరువులు, శిఖం భూములను కబ్జా నుంచి కాపాడతారని ప్రజలు ఆశిస్తున్నారు.


శనిగరంలో నిర్మిస్తున్న ఫిష్ పాండ్

అన్ని చెరువుల సమీపంలో నిర్మించాలి

మండలంలోని అన్ని చెరువుల సమీపంలో ఫిష్ పాండ్స్ నిర్మించాలి. గ్రామపంచాయతీకి ఒకటి చొప్పున కాకుండా నిర్మిస్తే లక్ష్యం నెరవేరదు. నాణ్యమైన చేపపిల్లలను పంపిణీ చేయాలి.

\- పి.రాంబాబు, అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం

మత్స్యకారులకు ఉపాధి లక్ష్యం

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఫిష్ పాండ్స్ నిర్మిస్తున్నాం. ఇప్పటికే 17 చోట్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. మిగతావి త్వరలో పూర్తి చేయిస్తాం.

\- నర్సింహమూర్తి, ఎంపీడీఓ

అసంక్రమిత వ్యాధులతో జాగ్రత్త

- పీహెచ్‌సీ వైద్యాధికారి నేహా ఫాతిమా

వర్ధన్నపేట : కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అసంక్రమిత వ్యాధులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి నేహా ఫాతిమా సూచించారు. మండలంలోని ఎస్‌ఎస్ తండాలో బుధవారం నిర్వహించిన వైద్యశిబిరంలో ఆమె పలువురు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. మధుమేహం, రక్తపోటు, కేన్సర్, తదితర దీర్ఘకాలిక వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి రోగులను కాపాడవచ్చని చెప్పారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడంతోపాటు పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందే దిశగా వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో రాయపర్తి ఎంఎల్‌హెచ్‌పీ జ్ఞాన సుందరి, సీహెచ్‌ఓ కమలా గ్రేస్, హెచ్‌వీ జి.స్వర్ణకుమారి, హెచ్‌ఏ మత్యాస్ శ్యామ్, ఏఎన్‌ఎంలు అరుణ, అనిత, ఆశ వర్కర్లు ఉమ, భాగ్య, అరుణ, సరిత, సంధ్య, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ నేహా ఫాతిమా

సంక్షేమ పథకాలను వినియోగించుకోండి

- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్

నర్సంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలు వినియోగించుకోవాలని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేశ్ కోరారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లికి చెందిన అనుమాండ్ల లక్ష్మినారాయణకు, కత్తి సాంబయ్యకు, కుక్కల సమ్మక్కకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గ్రామ కమిటీ అధ్యక్షుడు వట్టె తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రమేశ్ బుధవారం పంపిణీ చేసి మాట్లాడారు. గత ప్రభుత్వం పేదలను విస్మరించి మోసపూరిత పాలన సాగించిందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలకు లబ్ధి చేకూర్చే దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. పేదలు ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ మంజూరు చేయిస్తున్నట్టు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కాసాని రమేశ్, నాయకులు బల్గూరి నరేందర్‌రెడ్డి, వట్టె శ్రీనివాస్‌రెడ్డి, గుళ్లపెల్లి రమేశ్, బొమ్మెర కొమ్మాలు, పులి సారయ్య, మహ్మద్ రహీమొద్దీన్, పెండ్లి ప్రభాకర్, నవిండ్ల కొమ్మాలు, నవిండ్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న రమేశ్, నాయకులు

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి

నెక్కొండ : ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో బుధవారం నిర్వహించిన ఆ పార్టీ 7వ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిజామ్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాడి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర పార్టీ సొంతమన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న రియల్టర్లపై చర్యలు తీసుకోకుండా గుడిసెవాసులపై ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పుతోందన్నారు. ప్రభుత్వం పేదలకు భూములు పంచే వరకు పోరాటం తప్పదన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కందిక చెన్నకేశవులు, సహాయ కార్యదర్శులుగా కనుకుల దేవపాల, మేర్గు మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా బాగాతి భిక్షపతి, కూస లలిత, సావిత్రి, సింగం వెంకటలక్ష్మి, తదితరులు ఎన్నికయ్యారు. సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్, జిల్లా సహాయ కార్యదర్శి బాషుమియా, ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, ఎలేందర్, బద్రి, శ్రీనివాస్, సావిత్రి, నర్సయ్య, వీరయ్య, సుగుణమ్మ, రాజీవ్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రవి

ఆర్థికసాయం



దుగ్గొండి : మండలంలోని చంద్రయ్యపల్లికి చెందిన ఈర్ల రాజు సతీమణి సుజాత ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ముదిరాజ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ఆధ్వర్యంలో రూ.20 వేల సాయం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబాన్ని దేవేందర్ పరామర్శించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్, మండల అధ్యక్షుడు ఓరుగంటి తిరుపతి, నాయకులు పొన్నం రాజు, దండు చిరంజీవి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లిలో..

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లికి చెందిన చిరబోయిన యాకయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి స్థానిక ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల గ్రూప్ వ్యవస్థాపకుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పులి దేవేందర్ ఆధ్వర్యంలో రూ.16 వేల సాయం అందజేశారు. తొలుత యాకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు మెరుగు కుమారస్వామి, రుద్ర రాజు, చిలకలపల్లి వీరస్వామి, చిరబోయిన భిక్షపతి, నిమ్మనబోయిన రమేశ్, రాజు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవం

ఖిలా వరంగల్ : మామునూరు ఎస్సీ వాడలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మమతారెడ్డి, కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ ఆధ్వర్యంలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో పీటీసీ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ భిక్షపతి, మాజీ సర్పంచ్ ఎర్ర విజయ్‌కుమార్, కలకోట్ల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

హన్మకొండ : భారీవర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని టీజీ ఎన్పీడీసీఎల్ వరంగల్, హన్మకొండ సర్కిల్ ఎస్‌ఈలు కె.గౌతం రెడ్డి, పి.మధుసూదన్‌రావు తెలిపారు. రాబోయే మూడు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని వారు వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్‌కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని తెలిపారు. ప్రతి వైర్‌లో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు. వర్షం పడుతున్న సమయంలో తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలను, స్టే వైర్లను తాకవద్దని సూచించారు. విద్యుత్ వైర్లు, విద్యుత్ లైన్లు, స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నట్లు గుర్తిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తిని కొనసాగిద్దాం

ఖిలా వరంగల్ : భారత దేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిన మహనీయుడని, ఆయన స్ఫూర్తిని కొనసాగిద్దామని కాంగ్రెస్ సీనియర్ నేత, తిలక్‌రోడ్డు డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు లక్కిరెడ్డి పూర్ణేందర్ రెడ్డి సూచించారు. బుధవారం వరంగల్ తిలక్ రోడ్డు జంక్షన్‌లో ఆ కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన తిలక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్ణేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ చైతన్యాన్ని మేల్కొల్పడంలో తిలక్ పాత్ర, సహకారం మరవలేనిదన్నారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కుసుమ ఉమేష్, మిరియాల రాజేందర్, ఉప్పలయ్య, రవీందర్, శ్రీనివాస్, జగదీశ్వర్, శంకర్, సూర్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పాలాభిషేకం



సంగెం : మండలంలోని సంగెం, కుంటపల్లి గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వారి బ్యాంకు ఖాతాల్లో మొదటి విడత రూ.లక్ష జయ కావడంతో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిల ఫొటోలతో కూడిన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, పార్టీ పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహనాయక్, నాయకులు సాంబయ్య, మల్లికార్జున్, మోహన్, ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి



సాక్షి నెట్‌వర్క్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చెన్నారావుపేట, దుగ్గొండి, సంగెం, ఖానాపురం, నల్లబెల్లి, పర్వతగిరి మండలాల్లో తహసీల్దార్లకు బుధవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) నాయకులు, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బాధ్యులు మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు వివరించారు. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

మండల కమిటీ ఎన్నిక

పర్వతగిరి : ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా మహంకాళి రామస్వామి, కోకన్వీనర్లుగా వి.సంపత్, పండి మల్లికార్జున్, వరాకల పరశురాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామస్వామి మాట్లాడారు. ఉపాధ్యాయులకు డీఏ బకాయిలు విడుదల చేయాలని, ఉద్యోగోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

పర్వతగిరి : మండలంలోని సీత్యాతండాకు చెందిన రమావత్ పంతులు (83) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆయన కొద్ది రోజులుగా అనారోగ్య, మానసిక సమస్యలతో బాధపడుతుండగా ఈనెల 21న కోడి పేను మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

'బీజేపీ ఒత్తిడితోనే ఉపరాష్ట్రపతి రాజీనామా'

నర్సంపేట : బీజేపీ అధిష్ఠానం ఒత్తిడి కారణంగానే ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేశాడని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేశ్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే ఆయన వైదొలిగేలా ఒత్తిడి చేశారని ధ్వజమెత్తారు. బీహార్ ఎన్నికల్లో ఎన్‌డీఏ ప్రభుత్వం ఓడిపోతుందనే భయంతోనే ప్రస్తుత సీఎం నితీశ్‌కుమార్‌కు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. దేశంలో ఎన్‌డీఏ ప్రభుత్వం త్వరలో కుప్పకూలుతుందనే భయంతో ప్రధాని నరేంద్ర మోదీ నియంతృత్వ పాలనకు శ్రీకారం చుట్టాడని మండిపడ్డారు.

వేతన బకాయిలు చెల్లించాలి


వినతిపత్రం ఇస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

నెక్కొండ : వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. పదేళ్లుగా పని చేస్తున్న కనీస వేతనాలు కరువయ్యాయని చెప్పారు. సకాలంలోనూ ఇవ్వడం లేదన్నారు. కుటుంబ పోషణలో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. తమకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు స్వరాజ్, శ్రీనాథ్, రాంబాబు, సునీత, తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగులో చైతన్యం కీలకం


నర్సంపేట : ఆరోగ్య దీపిక కార్డులు పంపిణీ చేస్తున్న ఏడీఏ దామోదర్‌రెడ్డి

- ఏడీఏ దామోదర్‌రెడ్డి

నర్సంపేట : పంటల సాగులో చైతన్యం కీలకమని నర్సంపేట వ్యవసాయ శాఖ సహాయక సంచాలకుడు (ఏడీఏ) దామోదర్‌రెడ్డి తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్‌లోని పీఏసీఎస్ ఆవరణలో వ్యవసాయ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు ఏరువాక సాగుబడి పంటల ఆరోగ్య దీపిక కార్డులను బుధవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్డుల్లో రైతులతో భూముల, బీమా పాలసీ, సాగు చేసిన పంటలు, తదితర వివరాలతో కూడిన సమాచారం ఉంటుందని చెప్పారు. పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మురహరి రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన రమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీశ్, కడారి సాయిలు, సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, సీఈఓ పులి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు ఏరువాక సాగుబడి పంటల ఆరోగ్య దీపిక కార్డులను చైర్మన్ మారం రాము పంపిణీ చేసి మాట్లాడారు. చీడపీడల నివారణ కోసం రైతులు తీసుకున్న చర్యలు కార్డులో నమోదు చేస్తారని చెప్పారు. తద్వారా అధికారులు రైతులకు అవసరమైన సూచనలు అందించగలరని తెలిపారు. రైతులు తీసుకున్న రుణం, బకాయి, తదితర వివరాలు సైతం ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో సీఈఓ మోడెం సురేశ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

- ఎంపీడీఓ శంకర్‌నాయక్

పర్వతగిరి : అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణ పనుల్లో వేగం పెంచేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై జిల్లా కలెక్టరేట్‌లో మేస్త్రీలకు నేడు (గురువారం) శిక్షణ ఉంటుందని చెప్పారు. వనమహోత్సవంలో ఇచ్చిన లక్ష్యం మేరకు అన్ని గ్రామాల్లో గుంతల తవ్వకం, మొక్కలు నాటడం జూలై నెలలోపు పూర్తి చేసి వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఎంపీఓ శేషు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ఏవైనా సమస్యలు తలెత్తితే సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను రక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. సమావేశంలో ఏపీఓ సుశీల్‌కుమార్, ఈసీ రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్

విద్యాసంస్థల బంద్ విజయవంతం



నర్సంపేట : రాస్తారోకో చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నర్సంపేట : మండలంలో బుధవారం విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యింది. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారధి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గుర్రమ్ అజయ్, నరేశ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పైస గణేశ్ మాట్లాడారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్న దుస్థితి నెలకొందని ఆందోళన వెలిబుచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాలక పవన్, వరుణ్, బానోత్ స్టాలిన్, కిరణ్, క్రాంతి, ప్రవళిక, కల్యాణి, శ్వేత, రజని, నాగేంద్ర, గౌతమ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు శరత్, నరేశ్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో జయకేతనం ఎగరేయాలి

- బీజేపీ సీనియర్ నాయకుడు రంజిత్‌రావు

నర్సంపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో జయకేతనం ఎగరేయాలని బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు జలగం రంజీత్‌రావు ఆకాంక్షించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశానికి రంజీత్‌రావు హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ విడుదల చేస్తున్న నిధులతోనే పల్లెల్లో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మోసపూరిత పాలన సాగిస్తోందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పేదల సంక్షేమం దిశగా రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ విస్తృత ప్రచారం నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతోపాటు చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు గుర్రాల చంద్రమౌళి, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంకదువ్వ రంజీత్, మండల ప్రధాన కార్యదర్శులు మురహరి విజయ్, కీసరి సాంబరాజు, ఎస్టీ మోర్చా నాయకులు భానోతు వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రంజీత్‌రావు

కూలిన ప్రహరీ

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారులోని లచ్చినాయక్‌తండా (రాంసింగ్‌తండా)లోని క్రషర్ మిల్లులో మంగళవారం అర్ధరాత్రి బాంబ్ బ్లాస్టింగ్ చేయడంతో పక్కనే ఉన్న మాలోతు ఉమ్లాకు చెందిన ఇంటి ప్రహరీ కూలిపోయింది. ఈ సందర్భంగా ఉమ్లా దంపతులు ప్రహరీ వద్ద మీడియాతో బుధవారం మాట్లాడారు. క్రషర్ నిర్వాహకులు బాంబు బ్లాస్టింగ్ చేయడంతో తమ ఇంటి గోడ కూలిపోయిందని తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు స్పందించి విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు.